విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 4, మార్చి 2025 | 8 పేజీలు

ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా

-4లో

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి

ప్రభుత్వం ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి:
విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ, ఆపై తరగతులు చదువుతున్న ఆరు మంది విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల విద్యాభివృద్ధి కోసం, స్వయం ఉపాధి కోసం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి క్రిష్ణ కిషోర్, వారి సిబ్బంది, లబ్దిదారుల తల్లిదండ్రులు,

-4లో

ఉద్యానవన అధికారుల...

జాడ ఎక్కడ?

పూతతో విరజల్లుతున్న మామిడి తోటలు

సూచనల కోసం ఎదురుచూస్తున్న రైతులు

రైతులపై ఎరువుల దుకాణదారుల ధరల కొరడా

విశాలాంధ్ర-మదనపల్లి:
గత సంవత్సరం మామిడి రైతులకు నిరాశ మిగిలింది. పూత వచ్చిన పంటలు రాకపోవడంతో ధరలు ఆకాశాని అంటాయి రైతులు ఆశించిన పంటలు రాక నష్టాల బాటన పడిన వైన చూసాం . అయితే 2025 సంవత్సరంలో మామిడి చెట్లలో రైతులు ఆశించిన కంటే ఎక్కువ పూత రావడం వాటిని నిలుపుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. మరో పక్క అధికారులు జాడలేక సూచనలు

-5లో



అర్హులైన పేద వారికి..

న్యాయం చేస్తాం

సిపిఐ ప్రతినిధి బృందంకు బద్వేల్ ఆర్డీవో హామీ..!

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన నిరుపేదలు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లేక పొట్ట చేత పట్టుకుని కుటుంబంతో సహా పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ బద్వేలు పట్టణం రూరల్ పరిధిలో ఉన్న పీపీ కుంట. సి. కొత్తపల్లి. బాకరాపేట. ల నందు ప్రభుత్వ భూముల నందు పూరి గుడిసెలు. నివాస గృహాలు. ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు ఉన్న చోటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయం నందు సిపిఐ ప్రతినిధుల బృందం బద్వేల్ ఆర్డిఓ పి. చంద్రమోహన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బద్వేల్ పట్టణం మరియు రూరల్

-5లో

... నిర్లక్ష్యం చేస్తే చర్యలు (మొదటి పేజీ తరువాయి)

బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతరాజతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దుతాం అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే

-4లో

ఫిర్యాదులపై సత్వరం స్పందించి

న్యాయం చేయాలి

ఎస్పీ అశోక్‌కుమార్

విశాలాంధ్ర-కడప క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్. ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన

-4లో

పీజీ కామన్ సెట్ విధానాన్ని రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐ ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ మాట్లాడు తూ పీజీ కామన్ సెట్ విధానాన్ని, జీవో నెం 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ రోజు యూనివర్సిటీలో కామన్ సెట్ విధానాన్ని గత ప్రభుత్వం తీసుకు రావడం వలన యూనివర్సిటీ కేంద్రంలో విద్యార్థులు లేక కొన్ని డిపార్ట్మెంట్లు మూసివేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా దూరప్రాంత విద్యార్థులకు సీట్ పొందిన ఆర్థిక సామాజిక పరిస్థితుల వలన చదువుకు దూరం అవుతున్నారని కాబట్టి పీజీ కామన్ సెట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అలాగే జీవో నెం 77 ను రద్దు చేయాలన్నారు. ఈ జీవో తీసుకురావడం వలన 10 లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యారన్నారు. కనుక జీవో నెంబర్ 77 రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు ఈశ్వర్‌రెడ్డి, నాగార్జున, గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డులను ఏపీకి బదిలీ చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలంగాణలో పనిచేస్తున్న టువంటి హెూం గార్డు లను ఆంధ్ర ప్రదేశ్‌కు బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా కార్యదర్శి శరత్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ నాగేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం కడప కలెక్టరేట్లోని స్పందనలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేల మంది హెూంగార్డు లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హోంగార్డ్లుగా సెలెక్ట్ అయి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనే ఉండి పోవాల్సి వచ్చిందని వారంతా అక్కడ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వారు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలను ఉద్యోగాలను వారి స్థానికతను బట్టి మార్చడం జరిగిందని కానీ హోంగార్డులను మాత్రం మార్చలేదని వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తుండగా వారి కుటుంబాలు ఇక్కడే ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొంతమంది హోంగార్డుల పిల్లలు తెలంగాణలోనే చదువుకుంటు న్నారని వారు భవిష్యత్తులో స్థానికతను కోల్పోవలసి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా సొంత రాష్ట్రానికి రావాలని వారు తాపత్రయపడిన రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని, తెలంగాణ ప్రభుత్వం బదిలీలకు అభ్యంతరం లేదని ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని వారు పేర్కొన్నారు. హోంగార్డుల కు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

జిల్లా బిసి సంఘం అధ్యక్షులుగా బుర్రి రెడ్డయ్య యాదవ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా కడప జిల్లా బిసి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బుర్రి రెడ్డయ్య యాదవ్‌ను ఎన్నుకోవడం జరిగినది. రెడ్డయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకం తో జిల్లా అధ్యక్షులు గా సంఘంలోకి తీసుకున్నందుకు ఆర్. కృష్ణయ్య కు రాష్ట్ర అధ్యక్షులు మరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ కు నా హృదయపూర్వక ధన్యవాదములు. జిల్లా బలోపేతం కోసం బీసీల సమస్యల కోసం పోరాడుతానని తెలియచేశారు. జిల్లాలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారి కోసం పోరాడు తానని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ జోనల్ఇంచార్జ్ సుబ్బారావు పాల్గొన్నారు.

మిరప, పప్పు సెనగ, కందులను

గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కడప నగరం రైతు సంఘం జిల్లా కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ ఎండుమిరప, పప్పు సెనగ, కందులు పండించిన రైతులు కల్తీ, నకిలీ విత్తనాల వలన, చీడ, పీడల వలన సరియైన దిగుబడులు రాక, చేతికొచ్చిన అరకొర పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వలన తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడ్డాయని, ఇదే పరిస్థితిని రాష్ట్రవ్యాప్త రైతులం దరూ ఎదుర్కొంటు న్నారని కావున రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మాత్యులు కింజరపు అచ్చం నాయుడు గారు వెంటనే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని, మిరప క్వింటాల్ 11వేల రూపాయలకు మించి వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని, దిగుబడులు తగ్గిపోవడం వలన క్వింటాల్ 20వేల రూపాయ లకు తక్కువ కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అలా చేయని పక్షంలో మిరప రైతులు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఎకరానికి ఒక లక్ష నుండి లక్షన్నర రూపాయలు వరకు ఉన్నాయని, పప్పు సెనగ, కందులు పండించిన రైతులు సరియైన దిగుబడులు రాక, గిట్టుబాటు ధర లేకపోవడం వలన తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాల అధికార యంత్రాంగాలు వెంటనే మిరప, పప్పు శనగ, కందుల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ఇదివరకే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు కాకుండా ప్రస్తుత పరిస్థితులలో రైతులు తీవ్రంగా నష్టపోకుండా గిట్టుబాటు ధరలను ప్రకటించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి, అలా చేయని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు, ఆందోళనలకు సిద్ధమని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. రామ్మోహన్ రెడ్డి, నాయకులు పకీరప్ప పాల్గొనడం జరిగింది.

బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలి

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : సోమవారం విజయ జ్యోతి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ప్రకారం బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ. 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామన్నారు కానీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తామన్నారు కానీ ఇంతవరకు అటువంటి కార్యక్రమం చేయలేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు అయిపోతుంది ఇంతవరకు అటువంటి ప్రణాళిక ఏమీ లేదని విజయ జ్యోతి ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి,13వ తేదీ, జీవో నెంబర్ 16 విడుదల చేస్తూ బీసీ సబ్ ప్లాన్ కింద సంక్షేమ పథకాలు అమలకు కమిటీ వేసి కాలయాపనకు నాంది పలికారు అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం బిసి డిక్లరేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిటీ అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, పి.డి. సంజయ్ కాంత, మైనుద్దీన్, మామిళ్ళ బాబు, రఫీక్ ఖాన్, హమీద్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో సమావేశం జరిగింది. ఐసీడీఎస్ సీడీపీఓ ముంతాజ్ బేగం మాట్లాడుతూ బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులు, చట్టాలపై వివరించారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మెప్మా సీఓ వసంత్ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు : తహసీల్దార్

విశాలాంధ్ర-గాలివీడు: అధికారుల విధులకు విఘాతం కలిగించేలా పదే పదే తప్పుడు అర్జీలను సమర్పించి బెదిరింపులకు పాల్పడేవారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు.సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో భాగం గా ప్రజల నుండి పలు సమస్యలపై అర్జీలను స్వీకరిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని గోరాన్ చెరువు గ్రామం కుమ్మరపల్లెకు చెందిన అనిమేల నాగరాజు తమ భూ సమస్యను పరిష్కరిం చాలంటూ గతంలో ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసుకోగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్ వెళ్లి సమస్యను పరిష్కరించా రన్నారు. అయితే దారి విషయంలో ఫిర్యాదు దారుడికి అనుకూలంగా వ్యవహరించలేదన్న కారణంగా రెవెన్యూ సిబ్బంది తనపై దాడి చేశారని,లంచం తీసుకున్నారని, పాస్ బుక్ లు ఇవ్వలేదని, తనపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నా రంటూ సిబ్బందిపై బెదిరింపు ధోరణితో కక్షపూరితంగా ఆన్లైన్ లో ఏకంగా 213 ఫిర్యాదులు నమోదు చేశాడన్నారు. ఇప్పటికే పలుమార్లు గ్రామాన్ని సందర్శించి వారి భూ సమస్యను పరిష్కరించినప్పటికీ సదరు ఫిర్యాదు దారుడు మాత్రం అధికారుల విధులకు ఆటంకం కలిగించేలా తప్పుడు సమాచారం తో ఫిర్యాదులను పునరావృతం చేస్తున్నారన్నారు. తప్పుడు సమాచారంతో ఉద్యోగుల విధులకు ఆటం కం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ బాలాజీ,వీఆర్వోలు, సర్వేయర్లు, పాల్గొన్నారు.

రేకుల షెడ్లు తొలగించకపోతే చర్యలు

విశాలాంధ్ర-గాలివీడు: ఆర్ అండ్ బీ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను వెంటనే తొలగించకపోతే చర్యలు తప్పవని ఆక్రమణదారులను ఏఈ ధర్మారెడ్డి హెచ్చరించారు.డిఈ వెంకటసుబ్బయ్య ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని గుర్రాలమిట్ట వద్ద సర్వే నంబర్ 467,475/5బి,475/6 ఆక్రమణలో ఉన్న రేకుల షెడ్లను వీఆర్వో అల్లబకాష్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమణదారుల కు మూడు రోజులు గడువు ఇచ్చామని ఈలోపు రేకుల షెడ్లు తొలగించకపోతే తామే స్వయంగా తొలగిస్తామని స్పష్టం చేశారు.

రాయచోటిలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-రాయచోటి: బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం అనే నినాదంతో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారి పి.రమాదేవి మాట్లాడు తూ మహిళ వారోత్సవాల సందర్భంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఈ కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాల నిర్మూలన బాలిక విద్యను ప్రోత్సహించడం బాలికల రక్షణ కిషోర్ బాలిక వికాసం తదితర కార్యక్రమాలలో అంగన్వాడి సెంటర్ పరిధిలో డ్రాప్ అవుట్స్ గుర్తించి 10 నుంచి 15 మందికి మించకుండా సఖి సమూహాలను మహిళా సంరక్షణ కార్యదర్శి ద్వారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ సంస్థల హెచ్ఓడీలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని రాయచోటి టౌన్ బంగ్లా సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ విజయవంతంగా చేశారు.

పి4 సర్వేపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-లింగాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం డిఎల్‌పిఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పి4 సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమగ్రాభివృద్ధికి అవసరమైన అంశాలను ఆయన అధికారులతో చర్చించారు. అందుకు సలహాలు, సూచనలు ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏవో లోకేశ్వరరావు, ఫ్లోరెన్స్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి: డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సబ్సిడీ రుణాలను కోసం చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని డిస్ట్రిక్ రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గతంలో వైసీపీ నిలుపుదల చేసిన దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటికీ 9 నెలలు కావస్తున్నా దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరించకపోగా వాటికి బడ్జెట్లో సరిపడా నిధులు కూడా కేటాయించకపోవడం దారుణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసింది. వాటిని మేము కొనసాగిస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం. సంక్షేమ పథకాలు పునరుద్ధరించే చర్యలు చేపట్టకుండా కనీసం సబ్సిడీ రుణాలు కూడా ఇచ్చే చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా ఉండడం దారుణం అన్నారు. కావున దళితుల అభివృద్ధి పట్ల చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీ ప్రకారం దళితుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి ఎస్సీ ఎస్టీ సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మనోహర్ బాబు, చంద్రగుప్త తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం



విశాలాంధ్ర-గాలివీడు: చెట్టు కొమ్మ విరిగి పడిన ఘటనలో స్కూల్ విద్యార్థులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కవిత కథనం మేరకు మండలపరిధి వెలిగల్లులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉదయం 8.40 గంటల ప్రాంతంలో విద్యార్థులు ప్రార్థన చెయ్యడానికి పాఠశాల మైదానంలో ఉన్న చెట్ల క్రింద నిల్చున్నారు.అయితే అక్కడే ఎత్తుగా ఉన్న సుంకేసుల చెట్టుకు ఉన్న పెలుసు బారిన బలమైన కొమ్మ ఒకటి ప్రమాదవశాత్తు విరిగి పడటంతో ఒక్కసారిగా విద్యార్థులు ఉలిక్కి పడ్డారు.ఈఘటనలో ఇద్దరు నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థి నులకు స్వల్పంగా రెమ్మలు తాకడంతో చర్మంపై గీచులు పడ్డాయని, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించామన్నారు. అదృష్టవశాత్తు విద్యార్థులకు పెద్ద ప్రమా దం తప్పిందంటూ ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

రహదారి నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామం నుండి వీరపునాయునిపల్లె మండలం ఎలంకూరు పల్లె గ్రామం వరకు ఉపాధి హామీ పథకం నిధులు రూ.1.20 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న బీటీ రోడ్డు పనులకు సోమవారం మండల కూట మి పర్యవేక్షకులు తప్పె ట్ల మధు సూదన్ రెడ్డి భూమి పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ రహదారి గుంతలమయమై ప్రయాణం నరకప్రాయంగా మారిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చొరవ చూపి నూతనంగా రోడ్డు ఏర్పాటు చేసేందుకు నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్న ఫలితంగా నేడు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : మున్సిపల్‌లోని ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన పిలుపులో భాగంగా సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసీ.బాదుల్లా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు నర్సింహు లు, తారకరామారావులు మాట్లాడుతూ ఎన్డీఏ కూట మి ప్రభుత్వం ఆప్కాసును రద్దు చేస్తామని ప్రైవేటు బడాకంపెనీలకు, ఏజెన్సీలకు అప్పగిస్తామని మంత్రివర్గ సమావేశంలో ప్రకటించడంతో ఉద్యోగు లు కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆప్కాస్ రద్దుని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2 ద్వారా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులకు మాత్రమే ఎంటిఎస్ వర్తింపజేస్తు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఇప్పటి వరకు పని చేస్తున్న ఉద్యోగులందరికి తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. ప్రతినెల ఒక శాతం కమిషన్ తో వేతనాలు, సర్వీసు అందించే ఆప్కాస్ ని రద్దుచేసి, నాలుగు శాతం కమిషన్ తీసుకునే రాబందులు లాంటి కాంట్రాక్టర్ల చేతికి 1 లక్షా 20 వేల మంది ఉద్యోగుల భవిష్యత్తుని అప్పగిం చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే మార్చి 11 తేదీన చలో విజయవాడ వెళ్ళటకు సిద్ధమవుతామని అన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కంచుపాటి జాన్, కల్వాయి ఈశ్వరయ్య, వెంకటాద్రి, చంద్ర, మేలింగి రాజశేఖర్, ప్రతాప్ , మురళీ, మదు, గువ్వల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ఆశయం: సీఐ

విశాలాంధ్ర-పులివెందుల: మహిళా సాధికారతే ప్రభుత్వ ఆశయమని సీఐ నరసిం హులు పేర్కొన్నారు. స్థానిక జెఎన్‌టియు కళాశాలలో సోమవారం ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో డీఎస్పీ మురళి నాయక్ పర్యవేక్షణలో సీఐ నరసింహులు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే వీక్లీ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఇందులో భాగంగా వ్యాసరచన పోటీలను నిర్వహిం చారు. మహిళా సాధికారికతకు సంబంధించి అవగాహన కల్పించారు.. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సిఐ మాట్లాడుతూ నేడు మహిళలు ప్రతిరం గంలోను రాణిస్తున్నారన్నారు. ధైర్యంగా ఎలాంటి సమస్యలైనా ఎదుర్కొని ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. మహిళలను ఎంతో మంది చిన్నచూపు చూస్తున్నారని..అయినా కూడా ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఎక్కడైనా మహిళలకు వేధింపులు ఎదురైనా ఇబ్బందులు ఎదుర్కొన్నా సమీపంలోని పోలీస్ శాఖకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు ఎంతో చేయూతనందిస్తున్నాయని తెలిపారు. ప్రతి మహిళా అన్ని రంగాలల్లో రాణించినప్పుడే సమాజ పురోభివృద్ధి సాధ్యమన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : కడప చెన్నై రహదారి ఒంటిమిట్ట సమీపంలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం వద్ద సోమవారం ఒంటిమిట్ట గ్రామానికి చెందిన ఆర్ రామ సుబ్బారెడ్డి వారి ధర్మపత్ని వెంకటసుబ్బమ్మ కుమారుడు గోవర్ధన్ రెడ్డి కుమార్తె తనుజ లు ఆలయ అర్చకులచే శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమార్చన అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు పంచామృతాన్ని పంచిపెట్టడం జరిగింది మధ్యాహ్నం దాదాపు 200 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మే1న బ్రాహ్మణపల్లెలో కైలాసగిరి శివాలయ ప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో మే నెల 1వ తేదీన శ్రీశ్రీశ్రీ కైలాసగిరి శివాలయ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటో తేదీ గురువారం నుండి 3వ తేదీ శనివారం వరకు త్రయానిక దీక్షతో పంచరాత్ర ఆగమ, ప్రకార ముగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయ న్నారు. ఉదయం 8.30 గంటలకు ఆలయ ప్రవేశ ము, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచ నం, వరుస పూజ, ఋత్విక్‌కరణం, మాతృకపూజ, రక్షాభం దనం, అఖండ దీపస్థాపన, మూలమంత్ర జపం, రుద్ర పారాయణం, యంత్రాభిషేకం, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం ఉంటుందన్నారు. సాయంత్రం 6గంటలకు అంకురారోహణం, ప్రధాన కలశ స్థాపన, కలశ ఆవాహనము, అగ్ని ప్రతిష్ఠ, షట్ పాత్ర ప్రయోగము, గణపతి హోమం, మూలమంత్ర హోమము, సనగ్రహ హోమము, జలాధివాసం, మంత్ర పుష్పం, నీరాజనం కార్యక్రమాలు ఉంటాయన్నారు. రెండోరోజు శుక్రవారము ఉదయం 8గంటలకు కలశ ఆరాధన, మూల మంత్ర జపము, యంత్రాభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, వాస్తు హోమము, నక్షత్ర హోమము, మంత్ర పుష్పం, నీరాజనం అనంతరం ఉదయం 10గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తామ న్నారు. సాయంత్రం 6గంటలకు వైదిదార్చన, మంత్ర, యంత్ర అనుష్ఠాన ములు, వేదపారాయణం, పరివార దేవతా పూజ, శయ్యాధివాస హోమము, పుష్పాధివాస హోమము, ఆదివాస హోమము, శయ్యాధివాస ము, మంత్ర పుష్ప నీరాజనం కార్యక్రమా లు ఉంటా యన్నారు. ఇక చివరిరోజు శనివారం ఉదయం 6గంటలకు యంత్ర పూజ, పరివార దేవతా పూజ, 7.16గంటలకు గరపూజ, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ శిఖర కలశ ప్రతిష్ఠ తరువాత నేత్రోన్మలనము, కళాదివాస హోమము, గోదర్శనం, పూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠ, కుంభ దర్శనం, మహాబలి హరణం, మహా మంగళ హారతి, తీర్థప్రసాద వినియో గం ఉంటుందని అలాగే మధ్యాహ్నం 12గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తుల విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని వారు కోరారు.

రక్తహీన నివారణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా "కౌమారదశ బాలికలకు రక్తహీనత నివారణపై సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు అరుణ రక్తహీనత నివారణ గురించి సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యంగా బాలికలలో ఐరన్, హెమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం వలన కళ్ళు తిరిగిపడిపోవటం, అలసటరావటం తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ లో ఐరన్ పోషకాలు పుష్కలంగా ఉంటాయి కనుక బాలికలు వాటిని రోజు వారి ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవటం ద్వారా రక్తహీనత నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మారతమ్మ, కళాశాల విద్యార్థులు భాస్కర్, గిరీష్‌లు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మున్సిపాలిటీలోని తుమ్మల పెంట నరసింహులు,ఎరువులు, పురుగు మందులు దుకాణం ను సోమవారం అగ్రికల్చర్ ఏడి నాగరాజుఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.రికార్డ్ పరిశీలన చేయడం జరిగింది.స్టాక్ నిల్వ, ధరల పట్టిక, డిబిటి,వే బిల్లులు, ఫారం ఓ,బిల్ బుక్, బస్తాల తూకం, ఇన్వాయిసెస్,స్టాక్ రిజిస్టర్, లైసెన్సు గడువు వంటి అంశాలపై పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఎంఆర్ పీ ధరలకు మాత్రమే అమ్మాలి.నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు మాత్రమే రైతులకు అమ్మాలి. రసీదు తప్పని సరిగా ఇవ్వాలి. ఎరువులు కు తప్పని సరిగా ఎప్పటి కప్పుడు బయోమెట్రిక్ విధానం పాటించాలి.గడువు ముగిసిన పురుగు మందులు ను , నిషేధం లో ఉన్న పెస్టిసైడ్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మరా దు, నిల్వ ఉంచరాదు.లేనిచో చట్ట ప్రకారం కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

పాస్‌పోర్ట్ దారపోయినది

షేక్‌షాజాదిబి, భర్త: షేక్‌మహబూబ్ సాబ్, డోర్ నెంబరు 13-227, గౌసియా వీధి, మదనపల్లి టౌన్ & మండలం, అన్నమయ్యజిల్లా. ఆంధ్రప్రదేశ్.

నేను మదనపల్లి తహసీల్దార్ కార్యాలయం దగ్గర నాయొక్క ఒరిజినల్స్ పాస్‌పోర్ట్ జిరాక్స్ చేసుకునే సమయంలో పాస్‌పోర్ట్ నెం. **M2394379** తేది 26-09-2024 సంబంధించిన పాస్‌పోర్ట్ పోయినది. ఈ పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు గాని లేదా క్రింద తెలుపబడిన నా యొక్క ఫోన్ నెంబర్‌కి తెలుపగలరని విన్నవించుకుంటున్నాను.

నా యొక్క ఫోన్ నెంబరు:

91646 83188

పప్పుశనగకు మద్దతు ధర ప్రకటించాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రబీ సీజన్‌లో రైతులు పండించిన పప్పుశనగకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బా రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షు లు ఇల్లూరు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మార్కెట్‌లో దళారులు ప్రవేశించి రైతులను నిలువునా దగా చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం క్వింటా రూ.5వేల నుండి రూ.5500లకు రైతుల నుండి కొను గోలు చేస్తుండడం అత్యంత బాధాకర మన్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల తాహసీల్దార్ శోభన్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో సహాయ కార్యదర్శి నారాయణ, వెంకటరాముడు, ఏసయ్య, ప్రతాప్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని లోపట్నూతల గ్రామంలో సోమవారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద గాలికుంటు వ్యాధి మరియు బ్రూ సెల్లోసి స్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ టీకా కార్యక్రమం మార్చి 1 నుంచి మార్చి 31 వరకు కొనసాగునని పశువైద్య అధికారి మంగేశ్ తెలిపారు .ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వల్ల పాడి పశువుల్లో వ్యాధి కారణంగా తగ్గే పాల ఉత్పత్తిని పూర్తిగా అరికట్ట వచ్చున్నా రు. మగ పశువుల్లో పని సామర్థ్యం తగ్గకుండా చూడవచ్చని, అలాగే దూడల్లో మరణాలను నివారించి వాటిని ఆరోగ్యంగా ఎదగనిచ్చేలా చేస్తుందని తెలిపారు. నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలని రైతులకు సూచించారు.

... నిర్లక్ష్యం చేస్తే చర్యలు

(మొదటి పేజీ తరువాయి) పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాల యాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయ వచ్చని సూచించారు. ఎండలు మొదలు కావడంతో ఫిర్యా దు దారులకు ఇబ్బందులు కలగకుండా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు మజ్జిగ పంపిణీ చేశారు. మజ్జిగ పంపి ణీ కార్యక్రమం పట్ల ఫిర్యాదుదారులు హర్షం వ్యక్తం చేశా రు. పోలీసులు తీసుకున్న చొరవను అభినందించారు.

... ప్రభుత్వం ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి) జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను బాధ్యతగా అధికారులు పరిష్కరించాలి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను అధికారులు బాధ్యతగా పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 228 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డిసి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆప్కాస్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: మున్సిపల్ లోని ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్వీపర్లకు కనీస వేతనం అమలు చేయాలని, జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్ సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నేలపాటి శ్రీనివాసులు వర్రి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాల యం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాసును రద్దు చేస్తామని ప్రైవేటు బడాకం పెనీలకు, ఏజెన్సీలకు అప్పగి స్తామని మంత్రివర్గ సమావేశంలో ప్రకటించడంతో ఉద్యోగులు కార్మికులు ఆందోళన చెందుతున్నా రని, ఆప్కాస్ రద్దుని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పని చేస్తున్న ఉద్యోగులందరికి తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శిం చారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేశవరావు, నాగరాజు, పృథ్వి రాజ్, ఏఐటీయూసీ నాయకులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ యాక్ట్‌పై అభిప్రాయ సేకరణ చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బదిలీ యాక్ట్ పై అభిప్రాయ సేకరణ చేయాలని వీణా విజయ రామరాజు అన్నారు. సోమవారం ఎస్టియు భవన్ నందు కడప రూరల్ అర్బన్ రీజియన్ సమావేశం రీజియన్ కన్వీనర్లు రెడ్డన్న మరియు వాజిద్‌ల అధ్యక్షతన జరిగింది. ఎప్పటినుంచో ఉపాధ్యాయ సంఘాలు కోరుకుంటున్నటువంటి బదిలీ యాక్ట్‌ను ప్రభుత్వం డ్రాఫ్ తను విడుదల చేసి వదిలింద న్నారు. అందులోని అంశా లను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు ఉపయోగపడే అంశాలను జిల్లా శాఖకు తెలియజేసే విధంగా చర్చ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రీజియన్ పరిధిలోని మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యాయుల నుంచి వచ్చినటువంటి విన్నపాలను తెలియ జేయడం జరిగిందన్నారు. ఇక్కడ చర్చించిన అంశాలను జిల్లా శాఖ నుంచి రాష్ట్ర సంఘానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా ఉపాధ్యాయుల్లో ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసే విధంగా విద్యాశాఖ మంత్రి వెబ్సైటుకు తెలియ జేయాలని కూడా తెలపడం జరిగింద న్నారు. ఉపాధ్యా యులకు ఉప యుక్త మైనటువంటి అంశాలను చర్చించి సంఘం ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది ఉపాధ్యాయు లం దరికీ ఆమోదయోగ్యమై నటువంటి బదిలీల యాక్ట్ ను విడుదల చేయుటకు ఎస్టియు సంఘం ప్రధాన పాత్ర పోషిస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష, రాష్ట్ర బాధ్యులు కే సురేష్ బాబు, కంభం బాలగంగి రెడ్డి, జిల్లా బాధ్యులు సుదర్శన్ రెడ్డి, హరినాథ్ బాబు, వెంకటసుబ్బయ్య, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాదిక్, సంజీవ్ రాయుడు, కరీముల్లా, శ్రీనివాసులు, వెంకటరమణ, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొని ఉపాధ్యాయ బదిలీల ఆక్ట్ 2025 పై చర్చించి చర్చించడం జరిగిందన్నారు.

... న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఫిర్యాదుదారులతో ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాల ని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహా యం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె. ప్రకాష్ బాబు గారు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

... రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి) అవకాశం దూరం చేస్తుందని అన్నారు. బాలల విద్య మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపి స్తాను బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, మహిళా శ్రీ శిశు సంక్షేమ శాఖ పిడి శ్రీలక్ష్మి, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వచ్చే నెల నుంచి మహాశక్తి పథకాన్ని అమలు చేయాలి: తులసిరెడ్డి



విశాలాంధ్ర-వేంపల్లి: వచ్చేనెల నుంచి మహాశక్తి పథకాన్ని అమలు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ హర్షణీయమన్నారు. అలాగే దర్జీలకు చేదోడు పథకాన్ని కొనసాగిం చాలని, అదే విధంగా ఉగాది నుండి ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేయాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8 నుంచి రాష్ట్రంలో 1,02,832 మంది మహిళలకు 90 రోజుల పాటు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం శుభపరిణా మన్నారు. ఇందులో 46,044 మంది బీసీ మహిళలు, 45,772 మంది ఎస్సీ మహిళలు,11,016 మంది కాపు మహిళలు వుంటారని ప్రభుత్వం పేర్కొందన్నారు. ఇందుకు రు 255 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఇది మంచి స్వయం ఉపాధి పథకమని, మహిళా ఆర్థిక సాధికారతకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గతంలో చేదోడు పథకం క్రింద అర్హులైన దర్జీలకు ఏడాదికి రు 10,000 లు ఆర్థిక సాయం అందేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అమలు కావడం లేదన్నారు.ఈ పథకాన్ని కొనసాస్తూ దర్జీల షాపులకు ఉచితంగా కరెంటు సరఫరా చేయాలి.సబ్సిడీ మీద ఆధునిక యంత్ర పరిక రాలు సరఫరా చేయాలన్నారు. మహిళలకు ఉచి తంగా బస్సు ప్రయాణం కల్పిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి.9 నెలలైనా ఇప్పటి వరకు అమలు కాలేదు.వచ్చే ఉగాది పండుగ రోజు నుండి అమలు చేయాలన్నారు. మహా శక్తి పథకం క్రింద 19 -59 సంవత్సరాల మధ్య వయసు వున్న ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఆర్థిక సాయం చేస్తామని టిడిపి కూటమి పార్టీలు హామీ ఇచ్చాయన్నారు. సూపర్ సిక్స్ హామీల లో ప్రధానమైంది.9 నెలలైనా అమలుకు నోచుకోలే దన్నారు. వచ్చే ఏప్రిల్ నెల 1 వ తేదీ నుంచి అమలు చేయాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన బంగారు తల్లి,అమ్మ హస్తం పథకాలను పునరుద్ధరిం చాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించినట్లే అంగన్ వాడీల సమస్యలు కూడా పరిష్కరించాలని కోరారు.

అగ్నికి ఆహుతైన మామిడి చెట్లు

విశాలాంధ్ర-గాలివీడు: అకతాయిలు పెట్టిన అగ్నికి మామిడి చెట్లు ఆహుతి అయ్యాయి.బాధితుని కథనం మేరకు వివరాలలోకి వెళితే గాలివీడు పంచాయతీ శ్రీనివాసపురంకు చెందిన పోలా శ్రీనివాసు లు గ్రామ సమీపంలో మామిడి చెట్లను పోషించాడు.సోమవారం మధ్యాహ్నం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సమీపంలోని గుట్టకు నిప్పు పెట్టడంతో నిప్పు అక్కడి నుంచి వ్యాపించి మామిడి తోటకు అంటుకొని అందులోని దాదాపుగా 40 వరకు చెట్లు కాలిపోయినట్లు బాధితుడు పేర్కొన్నారు. మామిడి చెట్లకు 10 సంవత్సరాలకు పైబడి వయస్సు కలదని,మామిడి చెట్లను బతికించుకోవడా నికి వేల రూపాయలు ఖర్చు పెట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశానని తెలిపారు. బాగా పూతకు వచ్చిన దశలో నిప్పు పెట్టడంతో చెట్లు మొత్తం కాలిపోయాయని వాపోయాడు.అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి సహాయం అందజేయా లని ఆయన కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి కృషి

విశాలాంధ్ర-రామాపురం : నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాల్మీకిపురంలో సోమవారం తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వాల్మీకి పురం ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడుతూ ఉండేవారని మంత్రి దృష్టికి తీసుకోవడంతో మంత్రి గారి ఆదేశాల మేరకు జరిగింది. నేటికీ వారి సమస్య పరిష్కారమైనది 3 ఇంచులునీరు పడడం సంతోషంగా ఉన్నారు ఈ నీటితో వాల్మీపుర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల వీధుల ప్రజలకు తాగునీరు అందించవచ్చున్నన్నా రు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నల్లగుట్ట పల్లె మాజీ ఎంపిటిసి ఎం రవి కుమార్ రెడ్డి టిడిపి యువ నాయకుడు చెన్నూరు బాబు దామోదర్ నాయుడు వాల్మీకిపురం ప్రజలు పాల్గొన్నారు.

తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన

విశాలాంధ్ర- సిద్ధవటం : తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలు సిద్ధవటం పెద్దపల్లి గ్రామాల్లో ఆదివారం జిల్లా పంచాయతీ అధికారి పర్యటించి తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం సిద్ధవటం లో మాట్లాడుతూ పొడి చెత్త, తడి చెత్త ఇంటి దగ్గరే వేర్వేరుగా చేసి ప్రతిరోజు పుర వీధిలోకి వచ్చే హరిత రాయబారులకు ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామంలో శుభ్రత పాటించి అంటు వ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల అభివృద్ధి కొరకు ఇంటి పన్నులు, నీటి పన్నులు బకాయిలు ఉన్నవారు చెల్లించాలని ఆమె అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం నిలువ లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేష్, హరిత రాయబారులు పాల్గొన్నారు.

.. జాడ ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి) ఇచ్చే దిక్కు లేక రైతులు లబోదిబోమంటున్నారు. మరోపక్క ఇదే ఆసరాగా తీసుకున్న ఎరువుల దుకాణదారులు తమకు నచ్చిన పిచికారి మందులు ఎక్కువ ధరలకు ఇచ్చి రైతులతో చెలగాటం ఆడుతున్న దృశ్యాలు గుర్రంకొండ మండలంలో కనబడుతున్నాయి. గుర్రంకొండ మండలంలో మామిడి చెట్ల పెంపకం పై రైతులు దృష్టి సారించి వేల ఎకరాలలో సాగు చేశారు. వాటిలో పంట తీయుటకు అష్ట కష్టాలు ఎదురవుతున్నాయి. గత సంవత్సరం నష్టాలతో ఎదుర్కొన్న రైతులు ఈ సంవత్సరం కూడా అదే పరిస్థితిలో ఎదురతా యేమో నని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మామిడి రైతులకు అనేక సౌకర్యాలు సందేహాలు తీర్చుటకు అధికారులు నియమిం చిన అవేమి ఇక్కడ కనబడకపోవడం గమనార్హం. గతంలో మామిడి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వటం ప్రత్యేక సమావేశాలు నిర్వహించేవారు. ప్రస్తుతం అవి ఎక్కడ కనబడకపోవడం దారుణం సంవత్సరానికి ఒకసారి పండే మామిడి పంటలపై అధికారుల చిన్న చూపు ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. అటు అధికారులు ఇటు ఎరువుల దుకాణదారు లు రైతులతో చెలగాటం ఆడుకుంటున్నారని మామిడి రైతులు తమ ఆవేదన్ని వెలిబుచ్చుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారు లు మండలంలో నెలకొన్న మామిడి సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

..న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి) పరిధిలో ప్రభుత్వ స్థలాలు నందు నివాసాలు ఉన్న ప్రాంతాలను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలిస్తానని అర్హులైన పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని తెలిపారు. నివాస గృహాలకు అనువైన స్థలం అయి ఉంటే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అధికారులు ప్రతి గృహాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో విచారించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గత 11 రోజులు గా పి.పి.కుంట. సి. కొత్తపల్లి. భాకరాపేట. ప్రాంతాల నందు ఉన్న నివాసితులు తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టి 11 రోజులు గా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారని వీరికి బాసటగా ప్రభుత్వం నిలబడి న్యాయం చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం కోరింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వద్దమాను వీరశేఖర్. పి.చంద్రశేఖర్. పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు.రూరల్ కార్యదర్శి ఎన్. ఇమ్మానుయేల్. ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్. రవికుమార్.చెన్నయ్య. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయం వేలం పాటలు

రెండు తాత్కాలికంగా వాయిదా- ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో భక్తులు సమర్పించుకున్న తల నీలాలు బహిరంగంగా వేలం పాటకు మార్చి మూడో తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు బహిరంగంగా భక్తు ల మధ్య వేలంపాటను నిర్వహి స్తామని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రాష్ట్ర ప్రాంతాల నుండి వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని దర్శించుకునేందుకు భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకొని తల నీలాలను తాత్కాలకంగా ఆలయంలో పుస్తకాలు విక్రయించేందుకు వాయిదా వేయడం జరిగింది. సమర్పించుకున్న వాటిని బహిరంగ వేలం పాట వేయడం జరుగుతుందని వేలం పాటలో పాల్గొనే వారు తల నీలాలకు డిపాజిట్, 25,000,00 లక్షల రూపాయలు చెల్లించి పాటలు పాల్గొనవచ్చని పోలేరమ్మ గుడి వద్ద అమ్ముకొన్న కొరకు హక్కును వసూలు 1,000,00లక్ష రూపాయలు 3,62,000 పోలేరమ్మ గుడి వద్ద కొబ్బరి చిప్పలు డిపాజిట్, 75,000, 1,86000వసూలు హక్కున కు కొరకు, బ్రహ్మంగారి ఆలయ సమీపంలో ఉన్న పార్క్ వద్ద లెట్రిన్లు పరిశుభ్ర పరిచేసుకున్నకు హక్కును కొరకు 75,000,00, 2,40,000 మఠంములో లెట్రిన్లు శుభ్రపరచుకున్న హక్కునకు,50,000,00,2,80,000 పాదరక్షకులు భద్రత పరుచుట 50,000,00, 1,70,000, డాన్మెంటు హాల్ లాకర్ టిటిడి వద్ద, వసూలు హక్కునకు చేసుకున్న హక్క నకు 50,000,0 0, 1,8000, టీటీడీ రూములు వద్ద లెట్రిన్లు శుభ్రమునకు 50,000,00, 5,60,000 చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు. హక్కు కొరకు 1.4.2025, - 31.3.2026 వరకు మహాశివ రాత్రి, బ్రహ్మంగారి ఆరాధన, బ్రహ్మంగారి జయంతి ఉత్సవాల వరకు హక్కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత మఠాధిపతులు కుమారులు వెంకటాద్రి స్వామి భక్తులు వేలంపాటదారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహిళా విద్యార్థులను చైతన్య పరచడం కోసం మైదుకూరు ఎస్సై సుబ్బారావు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీ బాయి, సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పుష్పాలతో నివాళులర్పించి సమాజంలో మహిళ పాత్ర పై విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ మహిళలకు ఎటువంటి సమస్య వచ్చిన పోలీసు వ్యవస్థ అందు బాటులో ఉందని సమస్యలను ధైర్యంతో ఎదుర్కొనే ప్రయత్నం విద్యార్థులు అలవర్చుకోవాలని ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వాన్ని, సావిత్రిబాయి పూలే ఎన్ని కష్టాలు వచ్చినా చదువుతో మొదటి మహిళా ఉపాధ్యా యురాలుగా గుర్తింపు పొందాలని ఎంతోమంది. మహిళలు విద్యా వ్యవస్థ నుంచి రాజకీయం స్పోర్ట్స్ ప్రతి వాటిలోనూ సమానత్వముతో ముందుకు వెళ్తున్నారని వారి స్ఫూర్తితోనే విద్యార్థులు ఎన్ని కష్టాలనైనా అధిగమించి ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యార్థులు స్ఫూర్తిని పెంచే విధంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం మరియు పోలీస్ సిబ్బంది రెడ్డయ్య పాల్గొన్నారు.

ఆకేపాటిని విమర్శించే స్థాయి లేదు

విశాలాంధ్ర-నందలూరు: రాజంపేట శాసన సభ్యు లు ఆకే పాటి అమర్నాథరెడ్డిని విమర్శిం చేస్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదని వైఎస్ఆర్సిపి నాయకులు సిద్దవరం గోపిరెడ్డి, నడివీధి సుధాకర్, గొబ్బిళ్ళ త్రినాధ్, అరిగెల సౌమ్యత్రి, గడికోట వెంకట సుబ్బారెడ్డి, పల్లె గ్రీస్మంత్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, ఇబ్బు, పెనుమాల నాగసుబ్బయ్య లు తెల్పి చెప్పారు. సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావే శంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ గాలి వీచిన సమయంలో సైతం రాజంపేట అసెంబ్లీ నుంచి ఆకేపాటి అమర్నా థరెడ్డి గెలుపొందారని అన్నారు. ఆయన, వారి కుటుం బం చేసిన మంచి పనులే ఆయనను గెలిపించాయని అన్నారు. అమర్నాథ రెడ్డి భూములు ఆక్రమించారని వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ ఎంక్వయిరీ చేస్తున్నారని ఆకేపాటి కోర్టుకు వెళ్లి స్టే కూడా తెచ్చుకోవడం జరిగిందని అన్నారు. దీంతో పాటు కొద్దిరోజుల ముందు ఆకేపాటి విలేకర్ల అడిగిన ప్రశ్నలకు తాను ఎటువంటి భూములు ఆక్రమించ లేదని అట్లు ఆక్రమించినట్లు తేలితే సర్వే చేసి ప్రభుత్వం తీసుకోవ చ్చని, తాను ఏ నోటీసులకు బెద రని విచారణకు వెళ్తనని స్పష్టం చేయడం జరిగిందని అన్నారు. మేడా విజయ శేఖర్ రెడ్డి ఆకేపాటి పై అసత్య ఆరోపణ లు చేయడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తన ఓటమికి విజయ శేఖర్ రెడ్డి కారణమని పలు కార్యక్రమాలలో బాహాటంగా చెప్పడం జరిగిందని అన్నారు. ఇటువంటి నాయకులు చేసే విమర్శలకు తాము బెదరబోమని ఆకేపాటి కుటుంబానికి అండగా ఉంటామని ఎన్ని సవాలనైనా ఎదుర్కొంటామని గంటాపదంగా తెల్పి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, జడ్పిటిసి గడికోట వెంకటసుబ్బారెడ్డి, అరిగెల సౌమిత్రి, గొబ్బిళ్ళ త్రినాథ్ యాదవ్, నడివీధి సుధాకర్, గుండు మల్లికార్జునరెడ్డి, పల్లె గ్రీస్మంత్ రెడ్డి, పెనుబాల నాగ సుబ్బయ్య, ఇబ్బు, రవిరాజు, ఆనాల మధు యాదవ్, మోడపోతుల సుధాకర్, మధురాజు, కామాక్షి, పాల్గొన్నారు.

పీరయ్య అంతిమయాత్రలో నందమూరి రామకృష్ణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు, మాజీ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోతుగంటి పీరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్ నందు తుది శ్వాస విడిచారు. ఆయన అంతిమయాత్ర కడప రవీంద్ర నగర్‌లోని ఆయన నివాసం నుండి ప్రారంభ మైంది. ఈ కార్యక్రమానికి నందమూరి రామకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీరయ్య పార్టీ కోసం ఎంతో క్రియాశీలకంగా పని చేయడమే కాకుండా, కడప జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమానం సంఘం అధ్యక్షుడిగా క్రియాశీలకంగా పని చేశారన్నారు. పీరయ్య మృతి జీర్ణించుకోలేక పోతున్నామని ఇలాంటి కార్యకర్తను పోగొట్టు కోవడం బాధాకరమన్నా రు. కుటుంబ సభ్యులతో మాట్లాడి కన్నీటి పర్యంతమయ్యా రు. ఈ అంతిమయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో సమస్యలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండ లంలోని గ్రామాలలో వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఆయన మండల పరిషత్ సభా భవనంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. సమావేశం లో ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్, పీ4 సర్వే తదితర వాటిపై ఎంపీడీవో సమీక్ష చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ రమేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ సుధీర్, హౌసింగ్ ఏఈ నాగజ్యోతి, ఇంచార్జ్ విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ ఇన్చార్జి విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబుకు ఇన్చార్జి బాధ్యతను ప్రభుత్వం కల్పించినట్లు ఎంపీడీవో వెంగముని రెడ్డి తెలిపారు.

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక జిన్నా రోడ్డు నందు రోడ్డు స్వీపింగ్ పరిశీలించి మరియు జిన్నా రోడ్డు వద్ద ఉన్న చెత్త పాయింట్‌ను శుభ్రం చేయించాలని సంబంధించిన శానిటేషన్ సెక్రటరీకి ఆదేశించారు. అలాగే మోడంపల్లె నందు పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ మరియు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా ఎల్లమ్మ టెంపుల్ వద్ద కాలువ యందు పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులచే తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎం.సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎంవిఐని కలసిన ఆదర్శ వికలాంగుల సేవా సమితి

విశాలాంధ్ర-పీలేరు: పట్టణంలోని ఎంవిఐని ఆదర్శ వికలాంగుల సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు వెంకటాచలపతి వెంకటరమణలు సోమవారం పీలేరు రోడ్డు రవాణా అధికారిని కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రభుత్వం మూడు చక్రల వాహనాల లైసెన్సులకు నిబంధన ఉన్నందున వాటిని లైసెన్సులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే లైసెన్స్ లు మంజూరు చేయాలని ఆర్టీవోకు వికలాంగుల సేవా సమితి తరఫున కోరడమైనదని తెలిపారు ఇందుకు ఆర్టీవో స్పందించి త్వరగా పూర్తి చేస్తామని లైసెన్సు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతిభా వంతులు లైసెన్స్ కొరకు ఆదర్శ వికలాంగుల సేవా సమితి తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న తమ కార్యాలయంలో సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు మొబైల్ లింక్ విద్యార్హత సర్టిఫికెట్లతో తమ వద్ద వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు.

వీధి దీపాలు ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర-కొండాపురం: ముద్దనూరు నుండి తాడిపత్రి వరకు ఉన్న ఎన్‌హెచ్ 67 రహదారి విస్తరణలో భాగంగా నాలుగు లైన్ల రహదారి పనులు జరుగుచున్నవి. ఈ రహదారికి ప్రక్కన గండికోట ముంపు నిర్వాసిత గ్రామాలైన దత్తాపురం, తాళ్ల ప్రొద్దుటూరు, ఏటూరు, ముచ్చుమర్రి, ఓబన్నపేట, గండ్లూరు, చౌటిపల్లె తదితర గ్రామాలకు ప్రభుత్వం పునరావాస కాలనీలు ఏర్పాటు చేయడమైనది. ఈ కాలనీలన్నీ ఎన్‌హెచ్ 67 రహదారికి సమీపంలో ఉండటంతో రాత్రి వేళల్లో కాలనీల నుండి ప్రజలు రోడ్లపైకి వచ్చే సమయంలో చీకటిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సుబ్బారావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి వెంకటరమణల ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌ను కలిసి ప్రజా అవసరాల దృష్ట్యా ఈ గ్రామాల వెంబడి రోడ్డుకు ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటుచేయాలని వినతిపత్రం అందజేశారు.

సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన బచ్చల పుల్లయ్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని గోపవరం గ్రామంలోని జ్యోతి నగర్ నందు రూ.6లక్షల ఎంజీఎన్ఆర్‌సీసీ నిధులతో నూతనంగా ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టరుతో రోడ్డు పనుల నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీను, డీలర్ సుబ్బయ్య, ఆచారి, బీసీ పుల్లయ్య, కుళాయిరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహల నిర్మూలన పై అవగాహన

విశాలాంధ్ర- పీలేరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిషన్ సఖీ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహల నిర్మూలన పై అవగాహనా ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీడీపీఓ సి. రాజమ్మ, వెలుగు ఏపీఎం జవహర్ బాషా, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణ, ఉమ, లావణ్య సోషల్ వర్కర్ , వెలుగు సీసీ లు, చంద్రకళ, మంజుల, కవిత, అహ్మద్ బాషా, మాసయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

పిఆర్‌టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు పై హర్షం

విశాలాంధ్ర-సుండుపల్లె: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ సంగం అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపు పై హర్షం వ్యక్తం చేసినట్లు సుండుపల్లి పిఆర్‌టియు అధ్యక్షుడు నాగరాజు నాయక్ సోమ వారంతెలిపారు. నిరంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలియజేశారు. అందుకే అక్కడ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిఆర్టియు అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించారని ఆయన తెలియ పరిచారు. ఉపాధ్యాయుల నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా ప్రభు త్వంతో కలిసి పనిచేసి ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు పాల్గొన్నారు.

దుమ్ము, ధూళి నుండి ప్రజలను రక్షించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దుమ్ము, ధూళీ, ఇరుకు ఇబ్బందుల నుండి మమ్మల్ని, మా వాహణాలను రక్షించండి మహాప్రభో.. అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు, రైతు సంఘాల నాయకులు ఏవీ రమణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు, భవణాల శాఖ ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలో ఉన్న ఆయా పట్టణాల షాప్ యజమానులు, లీజ్ నిర్వాహకులు మరి ముఖ్యంగా ప్రొద్దుటూరు, మైదుకూరు ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ట్రాఫిక్ రూల్స్‌ను ఏ మాత్రం పట్టించుకోకుండా మున్సిపాలిటీ చట్టాలను తుంగలో తొక్కే విధంగా పరిశుభ్రతను ఏ మాత్రం పాటించుకోకుండా రోడ్డును కబ్జా చేసి వ్యవహరిస్తున్నారని అన్నారు. స్పందించిన అధికారులు తక్షణమే మున్సిపాలిటీ బృందానికి, పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇచ్చి ప్రజలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా తగు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

నేటి నుండి సామాజిక తనిఖీ ప్రారంభం

విశాలాంధ్ర- పీలేరు : నేటి నుండి సామాజిక తనిఖీ ప్రారంభం అవుతుందని ఎంపీడీఓ శివ శంకర్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023-2024 నందు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ సిబ్బంది మరియు సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు..ఈ సమావేశంలో ఏపీఓ. అశోక్ రెడ్డి,ఎస్ ఆర్పి . ముర్ షాద్, గతంలో పనిచేసిన ఏపీఓ . మహేష్ పాల్గొన్నారు.అలాగే నేటి నుండి సామాజిక తనఖీ గ్రామ పంచాయతీల నందు సామాజిక తనిఖీ సిబ్బంది పనులు తనకి మరియు కూలీలతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని సామాజిక తనిఖీ సిబ్బందికి రైతులు కూలీలు, మెట్లు, ప్రజా ప్రతినిధులు ఫీల్డ్ అసిస్టెంట్లు సహకరించవలెనని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ.రాజు నాయక్, ఏ ఈ. హౌసింగ్ . రమణయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది సామాజిక తనికి సిబ్బంది పాల్గొన్నారు.

శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా సోమవారం పట్టణానికి చెందిన నవీన్, నమ్రతల వివాహ మహోత్సవం సందర్భంగా వారి సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఏర్పాటు లక్ష్యం ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, అన్నప్రసాదం అందించడమే అన్నారు. తమ సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐడిబిఐ బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులతో
ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సిటియం రోడ్డులో ని ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోసియల్ రెస్పాన్సిబిలిటీ)నిధులతో 5 ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ లను సోమవారం అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ టి. కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ బ్యాంక్ వ్యాపార దృక్పథంతో నే కాకుండా సేవా రంగంలో కూడా ముందుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేం దుకు తమ సంస్థ ఆదేశాల ప్రకారం పట్టణంలోని బాపూజీ హై స్కూల్, బాలాజీ నగర్ యంపియాపీ ప్రభుత్వ పాఠశాల, కొత్తిండ్లు యంపియూపి స్కూల్, బసినికొండ జెడ్పీ స్కూల్,వలసపల్లి యంపి యుపి పాఠశాలలకు 1.50 లక్షల రూపాయల తో కంప్యూటర్ లను అందించామన్నారు. అనంతరం యంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న వీటిని ఉపయోగించుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఏ. శివకృష్ణ, సిబ్బంది కృష్ణప్ప ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజానికి పెనుముప్పుగా మారిన సెల్ ఫోన్

విశాలాంధ్ర-పీలేరు: సమాజానికి సెల్ ఫోన్ పెనుముప్పుగా మారిందని విశ్రాంతి ఉపాధ్యాయుడు రవీంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు మండలం జడ్పీ హైస్కూల్లో 1985బి86 సంవత్సరం 10వ తరగతి పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయుల సమ్మేళన కార్యక్రమం స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు పార్వతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పూర్వపు విద్యార్థులు పూర్వపు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో విశ్రాంతి గణిత ఉపాధ్యాయుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తాము కూడా కొన్ని పొరపాట్లు చేశామని అంగీకరించారు. అయితే దాని వలన ప్రస్తుతం వారు జీవితాల్లో స్థిరపడడం జరిగిందని గుర్తు చేశారు.

రెండు వేర్వేరు ప్రాంతలలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల కేంద్రంలో రెండు వేర్వేరు చోట్ల సోమవారం అగ్నిప్రమాదం సంబవించింది. అయితే, సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది పెద్ద ప్రమాదాన్ని నివారించింది.మొదటి ఘటన ఎగువ లింగాలలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో చోటుచేసుకుంది. రైతు రాముడు కి సంబంధించిన గడ్డివాము మంటల్లో చిక్కుకుంది. శీఘ్రంగా స్పందించిన స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా, ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసింది.మరొక ఘటన అదే ప్రాంతం లోని ఎస్సీ హాస్టల్ సమీపంలో జరిగింది. ఇదే రైతు గుత్తకు చేసుకుంటున్న అరటితోట గట్టుకు నిప్పు అంటుకుంది. వెంటనే స్పందించిన స్థానికులు వెంటనే నీరు చల్లి మంట లను ఆర్పి వేశారు. ఈ గట్టును ఆనుకొనే మరొక గడ్డి వాము అరటి తోట వున్నాయి ఏమాత్రం ఆలస్యం చేసినా పెనుప్రమాదం సంభవించేదని పలువురు వ్యాఖ్యానించారు.

దివ్యాంగులకు ఉచితంగా జైపూర్ కృత్రిమ అవయవాలు

విశాలాంధ్ర-లింగాల: దివ్యాంగులకు పూర్తి ఉచితంగా జైపూర్ కుత్రిమ అవయవాలను అందిస్తున్నామని వైఎస్ఆర్సిపి పులివెందుల దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ తెలియజేశారు. ది చేంజ్ మేకర్స్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో మార్చి 7 8 9 తేదీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని చెప్పారు. మూడు రోజులు పాటు విజయవాడ వన్ టౌన్ సి వి రెడ్డి హాలులో ఏర్పాటు చేసే ఈ క్యాంపులో ప్రమాదవశాత్తు అవయవా లు కోల్పోయిన దివ్యాంగులకు జైపూర్ కృత్రిమ కాళ్లు చేతులు పూర్తి ఉచితంగా సుమారు 400 మందికి అమరు స్తారని తెలిపారు అవసరం ఉన్న దివ్యాంగులు వారి వైఖ్యాల ధ్రువీకరణ పత్రం పేరు ఊరు వివరాలు వాట్సప్ చేసి ఎన్రోల్ చేసుకోగలరని కోరారు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను 9440727042, నెంబర్ కు వాట్సప్ చేయాలని చాగలేటి భాస్కర్ కోరారు.

గంగమ్మ జాతర హుండీ ఆదాయం రూ.15 లక్షలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర జరిగిన మూడు రోజులకు గాను హుండీ లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా సోమవారం హుండీ లెక్కింపు ఇన్స్పెక్టర్ శివయ్య అద్వర్యంలో జరిగింది. హుండీ లెక్కించిన అనంతరం ఆదాయం మొత్తం 15 లక్షల 43 వేల 302 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు తెలిపారు. 300 రూపాయలు, 100 రూపాయలు, 10 రూపాయల టికెట్ల ద్వారా 6,55,775 రూపాయలు, శాశ్వత హుండీ ద్వారా 4,67,260 రూపాయలు, తాత్కాలిక హుండీ ద్వారా 4,19,752 రూపాయలు మొత్తం 15, 43, 302 రూపాయల ఆదాయం, అలాగే హుండీలో బంగారం 11,100 గ్రాములు, వెండి 1,92,880 గ్రాములు వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు చెల్లు గంగరాజు యాదవ్ ,చెల్లు దినేష్ యాదవ్, సేవా బృందం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పథకాలను గడపగడపకు తీసుకెళ్దాం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఏకశిలా నగరం ఒంటిమిట్టలోని హరిత హోటల్ నందు సోమవారం బిజెపి మండల విస్తృత కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంధ్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ విస్తృతస్థాయి మండల కార్యవర్గం శక్తి కేంద్ర ఇన్చార్జిలు నియమించుకొని కేంద్ర ప్రభుత్వం మరియు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అందరినీ భాగస్వామ్యం చేయాలని పథకం వచ్చిన వారికి ఇది కూటమిప్ర భుత్వం పథకం అని చెప్పి రానివారికి వచ్చేటట్టు చేయాలని వారి సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలో మీరందరూ భాగస్వామ్యం అయినందుకు గర్వించ దగ్గ విషయం ఆటో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రం 9 నెలల్లోనే కేంద్రం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందని ముఖ్యంగా పోలవరానికి నిధులు విశాఖ స్టీల్ ప్లాంట్ నిధులు అనేక జాతీయ రహదారులు కొత్త పరిశ్రమలు ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టడం జరిగిందని ఇలాగే రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందడానికి ఎక్కువ మంది యువతకు మహిళలకు ఉపాధి కల్పించడానికి అనేక రకాల కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగింది వాటన్నిటిని ప్రజలకు తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించి ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య బిజెపి నాయకులు గురుజీ వర్మ సుబ్బారెడ్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల మట్టి తరలింపు

విశాలాంధ్ర- సిద్ధవటం : ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలు పనులు చేపట్టిన ప్రదేశాల్లో అక్రమంగా మట్టి రవాణా జోరు అందుకుంది. మండలంలోని టక్కోలు ఎర్ర చెరువులో ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలు ఫిష్ పాండు పనుల నిమిత్తం గత రెండు వారాలుగా దాదాపు 60 మంది ఉపాధి హామీ కూలీలు పనులు చేస్తున్నారు. కూలీలు పనులు ముగిశాక ఇంటికి వెళ్లే సమయంలో పనులు చేపట్టిన ప్రదేశాల్లో ఉన్న మట్టిని కొంతమంది అక్రమంగా ఇటుకుల బట్టీలకు తరలించి ఒక ట్రాక్టర్ విలువ దాదాపు 5000 రూపాయల తో విక్రయించుకుంటూ చేసుకుంటున్నారు. ఉపాధి హామీ కూలీలు పనులు చేసిన ప్రదేశాల్లో అధికారులు కొలతలు చేపట్టక ముందే ఇలా మట్టి తరలింపు పై కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తరలింపు పై ఏపీవో నరసింహులు వివరణ కోరగా ఉపాధి హామీ కూలీల పనుల నిమిత్తం 2, లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని మట్టి తరలిపోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

వన్యప్రాణులకు హాని కలిగించవద్దు

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని లంక మల్ల అటవీ ప్రాంతం సిద్దవటం ఫారెస్ట్ బీట్ కపర్దీశ్వర కోన అటవీ ప్రాంతంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా నలంద హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ వన్యప్రాణులకు ఈ భూమి మీద స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని వన్యప్రాణుల సంరక్షణ కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని వన్య ప్రాణులకు ముప్పు వాటిల్లే కార్యక్రమాలు చేయకూడదని గ్రామంలో వన్యప్రాణి కనబడితే మాకు వెంటనే సమాచారం తెలపాలని హాని చేయకూడదని లంకమల్ల అటవీ ప్రాంతమైన కొండ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం వల్ల వన్నె ప్రాణులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని సంరక్షణకై ప్రతి ఒక్కరూ అటవీ ప్రాంతం పచ్చ తోరణంగా ఉండే విధంగా తోడ్పడాలని, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బాలు గారి వెంకట సుబ్బయ్య, అటవీ శాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాయచోటి లో హైదరాబాది హలీమ్ కు మహా గిరాకి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అత్యధిక ముస్లిం మైనార్టీలు ఉన్న రాయచోటి పట్టణంలో రంజాన్ పండుగ ప్రారంభం అయిన సందర్భంగా హైదరాబాద్ హలీమ్ సెంటర్లు ఒక్కసారిగా దాదాపు మూడు పదుల వరకు వెలిసాయి. హలీమ్ తయారీలో సౌదీలో ప్రత్యేక శిక్షణ పొందిన వంట మాస్టర్ ఫౌజియా నాణ్యమైన నెయ్యి, మటన్, చికెన్ మిక్సింగ్ చేసి తయారుచేసిన ఘుమ ఘుమ లాడే హలీమ్ కు భలే గిరాకీ ఉంది. ఒకసారి తింటే మళ్ళీ, మళ్ళీ తినాలనిపించే హలీమ్ తయారుచేయడంలో ఫౌజియా దిట్ట అని చెప్పవచ్చును. ఈ సందర్భంగా కుక్ ఫౌజియా మాట్లాడుతూ హలీమ్ అనేది మాంసం, గోధుమలు, పప్పులు, సుగంధ ద్రవ్యాలతో చేసే వంటకమే నోరూరించే హలీమ్ అని ఆయన అన్నారు. ఇరానీ పద్ధతిలో తయారు చేయడం జరుగుతుందని చెప్పారు. రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వతన్ సలీం సోమవారం హైదరాబాద్ అలీమ్ సెంటర్ ను సందర్శించిన ఆయన హలీమ్ వంటకాన్ని రుచి చూసి ఆహా..! ఏమి రుచి అని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన రుచికరమైన హలీమ్ సరసమైన ధరలకే విక్రయించి రోజా దారుల అభిమానాన్ని పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షాహి జామియా ఫ్రూట్ మండి అసోసియేషన్ సభ్యులు ఖాదర్ బాషా,మహబూబ్ బాషా, తదితరులు పాల్గొని హలీమ్ రుచి చూసి ప్రశంసల వర్షం కురిపించారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మత్తులు

విశాలాంధ్ర-సందలూరు : నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణరాజపేట గ్రామానికి తాగునీటిని అందించే పైపులైను మరమ్మత్తుల గురి కావడంతో ఫిట్టర్ సుబ్బయ్య ఆధ్వర్యంలో సోమవారం మరమ్మత్తులు నిర్వహించి పైపులైను పునరుద్ధరించారు. గత రెండు రోజులుగా నీటి సమస్య ఎదుర్కొంటున్న విషయాన్ని పంచాయతీ సెక్రెటరీ సురేష్ కుమార్, సర్పంచ్ జంబు సూర్య నారాయణ దృష్టికి ప్రజలు సమస్యను తీసుకెళ్లడంతో స్పందించిన వారు వెంటనే సిబ్బందికి మరమ్మత్తులు సూచించి తాగునీటి సరఫరా పునరుద్ధరింపజేశారు.

వైభవంగా శివపార్వతుల గ్రామోత్సవం

విశాలాంధ్ర-సందలూరు : మండలంలోని నాగిరెడ్డి పల్లె గ్రామం ఎర్ర చెరువు కట్టపై వెలసిన శివాలయం శివరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం శివపార్వతుల గ్రామోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో ఉత్సవ మూర్తులను దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ గ్రామోత్సవం డిఎంసి రోడ్డు, మధురాచారి వీధి, రెడ్డి వీధుల గుండా కొనసాగింది. గ్రామోత్సవం ముందర ఏర్పాటు చేసిన కోలాటం, డీజే, డ్రమ్స్ భక్తులను ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించిన భక్తులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి సోమవారం గ్రామ బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా ఆనవాయితీగా గంగమ్మ జాతర ముగిసిన మరుసటి రోజు అనంతపురం గ్రామపంచాయతీ ప్రజలతో పాటు ఇతర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పూజారులు చెల్లు గంగరాజు యాదవ్ , చెల్లు దినేష్ కుమార్ యాదవులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

సయ్యద్ గౌస్ పీర్ నిరాహార దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ కడప నియోజకవర్గ పార్లమెంటు ఇంచార్జి సయ్యద్ గౌస్ పీర్ చేపట్టిన 36 గంటల నిరాహార దీక్షకు కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి దీక్షా శిబిరం వద్దా కాంగ్రెస్ పార్టీ తరఫున తమ మద్దతు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సయ్యద్ గౌస్ పీర్ చేపట్టిన 36 గంటల నిరాహార దీక్షకు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ముస్లిం మైనారిటీలు తమ బాధ్యతగా హక్కుల కోసం కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ ఒక్క గౌస్ పీర్ సమస్య కాదని యావత్ ముస్లిం సమాజానిదని కావున ఈ నిరాహార దీక్షకు ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేయవలసిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ సంఘీభావం ఒక విప్లవంగా మారాలని అందరూ కలిసికట్టుగా పోరాడితే ఇది సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముస్లిం వక్ఫ్ ఆస్తులను దేశంలోని బడా బాబులకు కట్టబెట్టడం ఏంటని దీనికి పూర్తిగా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఇలాంటి చట్టాలను పూర్తిగా వ్యతిరేకించి అందరం ఏకమై కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, కోఆర్డినేటర్ బండి జకరయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తార్, సిరాజుద్దీన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మైనార్టీలు, మత గురువులు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

పరుగుల రాణి హరిణికి సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పరుగుపందెంలో రాణిగా పేరుతెచ్చుకున్న హరిణికి ఘన సన్మానం లభించింది. పరుగుపందెంలో తిరుగులేని విజయం సాధించి బంగారు పతకాన్ని అందుకున్నారు. మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఆ విద్యార్థిని హరిణికి ప్రశంసల జల్లు కురిపించారు. ఆమె పేరు హరిణి, తొండూరు మండలం గోటూరు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్న గంగిరెడ్డి తనయ హరిణి స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో సిఈసి తృతీయ సంవత్సరం చదువుతోంది. ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పరుగు పందెంలో ఆమె పాల్గొన్నారు. వంద, రెండొంద మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ చాటి గోల్డ్‌మెడల్ సాధించారు. ఈ నేపథ్యంలో స్థానిక పింఛనర్ల కార్యాలయంలో సోమవారం రారా సాహితీ సమితి తరుపున మానవత సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రారా సాహితీ సమితి తరుపున కొండారెడ్డి, మరకా సూర్యనారాయణరెడ్డి, మానవత సంస్థ తరుపున రాజేశ్వరరెడ్డి,, కొండారెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, కృష్ణమూర్తి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతీయస్థాయిలో కూడా హరిణి అత్యంత ప్రతిభ చాటాలని వారు ఆకాంక్షించారు.

డ్రగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సోమవారం డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం జరిగింది. అర్బన్ హెల్త్ సెంటర్ డా.శ్రీనాథ్‌రెడ్డి డ్రగ్స్ వినియోగం ద్వారా కలుగు అనర్థాలపై వివరించారు. డ్రగ్స్ వినియోగించడం ద్వారా జీవితాలు బుగ్గి పాలవుతాయని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సి పల్ ఆనంద్, హెల్త్ సూపర్‌వైజర్ ఓబు లేసు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

19న ఛలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా మధ్యా హ్న భోజన పథకం కింద రూ.3వేల గౌరవ వేతనంతో పని చేస్తున్న కార్మికుల వేత నాలు తక్షణమే జీతాలు పెంచా లని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కడప నగరంలోని ఏఐటీయూసీ ఆఫీస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి. మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న 86 వేల మంది పేద మహిళా కార్మికులకు 2019 ఫిబ్రవరిలో రూ.2 వేల వేతనం పెంచా రని, అప్పటి నుంచి జగనన్న గోరుముద్ద పేరుతో గత ప్రభుత్వం వీరి శ్రమను దోచుకుందన్నారు. అతి తక్కువ వేతనం తీసుకుంటున్న కార్మికులుగా వీరు మిగిలిపోయా రన్నారు. ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, హెల్త్ కార్డు కూడా లేదని తెలిపారు. గుర్తింపు కార్డు లేక ఎప్పుడు విధుల్లో నుంచి తొలగిస్తారో తెలియక... అయోమయ స్థితిలో పని చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ చదరంగంలో కీలుబొమ్మలుగా ఈ కార్మికులు మారారన్నారు. పెరిగిన నిత్యవస రాల ధరలకు అనుగుణం గా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పది రూపాయలకు విద్యార్థికి భోజనం అందు తుందా అని ప్రశ్నించారు. ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్కు అనేకసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఈ పథకం సాగుతుందని వారు విమర్శించారు. 86,000 మంది పేద మహిళా కార్మికుల జీవితాలు మార్చేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాల్లో కార్మికుల వేతనాల పెంపుదలపై ప్రకటన చేయాలన్నారు. న్యాయమైన వేతనాల పెంపునకు డిమాండ్ చేస్తూ 19వ తేదీన విజయవాడ లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని, కడప జిల్లా నుండి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా నాయకులు మేరీ, కామాక్షి, తదితరులు పాల్గొన్నారు.

మొదటి గంట సమయం చాలా విలువైంది

- గుండెపోటుకు ఉచితంగా సూది మందు

: ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫీక్ పాషా

విశాలాంధ్ర - జమ్మలమడుగు : గుండెపోటు వచ్చిన వెంటనే చికిత్స అందించి మెరుగు పరచడానికి మొదటి గంట చాలా విలువైందని, ఈ గంటలోపే ప్రభుత్వాసు పత్రికి రోగిని తీసుకొచ్చి ఉచిత సూది మందు అందిస్తే ఆరోగ్యం కుదుట పడుతుందని జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫీక్ పాషా తెలిపారు. గుండె పోటుకు గురైన వ్యక్తి ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రభుత్వం రూ.45 వేలు విలువచేసే టెనెక్టిప్లేస్ అనే సూదిమందును మంజూరు చేసిన క్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ 'విశాలాంధ్ర' తో మాట్లాడారు. 15 నెలల నుండి ఈ ఇంజెక్షన్ ను గుండెపోటు వచ్చిన వ్యక్తులకు అందజేస్తున్నా మన్నారు. 95 శాతం మంచి ఫలితం వచ్చిందన్నారు. గుండె కండరాలకు రక్తప్రసరణం తగ్గడం వల్ల గుండెపోటు వస్తుందన్నారు. ఛాతీ మధ్యలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండెపోటు వచ్చే ముందు శరీరంలో తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కని పిస్తాయన్నారు. దవడ, మెడ నొప్పి, ఎడమ చేతివైపు నుండి నొప్పి, రెండు చేతుల్లో నొప్పి లక్షణాలుగా కూడా కనిపిస్తాయ న్నారు. హై బిపి ఉన్నవాళ్లకి, చెడు కొలెస్ట్రాల్ ఉన్నవారికి, డయాబెటిస్ సమస్య ఉన్నవారికి ధూమపానం, మద్యపానం అలవాటు ఉన్నవారి కి గుండె పోటు వచ్చే అవకాశం ఉందన్నారు. గుండె జబ్బుకు లోను కాకుండా ఉండాలంటే సరైన జీవన విధానా న్ని అలవరచుకోవాల న్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలన్నా రు. మంచి అలవాట్లను కలిగి ఉండాలన్నారు. పాశ్చాత్య ఆహార పదార్థాలను దూరం చేయాలన్నారు. మానసిక ప్రశాంతతను కలిగి ఉండాలన్నారు. మన ఆహారంలో తప్పకుండా పోషకాలు, ప్రొటీన్లు, పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలని డాక్టర్ రఫిక్ పాషా సూచించారు.

6న సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : మండ లంలో జరిగిన ఉపా ధి పనులకు సంబంధించి ఈ నెల ఆరో తేదీన ఎంపీడీవో కార్యాలయా వరణలో సామాజిక తనిఖీ బహిరంగ సమా వేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి గ్రామాలలో గత నెల 15వ తేదీ నుంచి ఈనెల 5వ తేదీ వరకు పంచా యతీల వారీగా సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించామని, వీటన్నింటి నివేదికను ఆరో తేదీ ఉదయం 10 గంటలకు జరిగే మండల సామాజిక తనిఖీ సభ లో వెల్లడిస్తామని ఆయన చెప్పారు. సమావేశానికి ఉపాధి, ఉపాధి అనుబంధ శాఖల సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు ఉపాధి కూలీలు హాజరుకావాలని ఆయన కోరారు.

డంపింగ్ యార్డుల పరిశీలన: అలాగే మండలంలోని ఆయా పంచా యతీలలో నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఎంపీడీవో రమణారెడ్డి సోమవారం పరిశీలించారు. కేంద్రాల నిర్వ హణ, హరిత రాయబారుల చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరు చేయ టం, వర్మి కంపోస్టు తయారీకి తీసుకున్న చర్యలను పరిశీలించారు. ప్రతి పంచాయతీలో చెత్త సేకరణను చేపట్టి పంచాయతీ ఆదాయానికి కార్యదర్శులు కృషి చేయాలని ఆయన కోరారు.

వైవీయూలో ఉత్సాహంగా క్రీడాపోటీలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయ కాలేజ్ డే, ఫౌండేషన్ డే సంద ర్భంగా కళాశాల అంతర విభాగ క్రీడా పోటీలలో భాగంగా సోమవారం జరిగిన విద్యార్థుల క్రికెట్ ఫైనల్ పోటీలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ ప్రారంభించారు. ఈ పోటీలలో ఎర్త్ సైన్స్, బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్ జట్టు విజయం సాధించి మొదటి స్థానం లో నిలిచింది, ద్వితీయ స్థానం మేనేజ్మెంట్ స్టడీస్ (ఎంబీఏ) జట్టు నిలిచింది. నాన్ టీచింగ్ ఫైనల్ మ్యాచ్లో గ్రీన్ కింగ్స్ లెవెన్ జట్టు విజయం సాధించారు వేమన వారియర్స్ రెండవ స్థానంలో నిలిచారు విజేతలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మా, క్రీడా బోర్డు కార్యదర్శి, వ్యాయామ విద్యా, క్రీడ శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె రామ సుబ్బారెడ్డి విజేతలను అభినందించారు.

లింగ నిర్ధారణ ప్రకటనపై కఠిన చర్యలు..

విశాలాంధ్ర-కడప : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లింగ నిర్ధారణ పై ప్రకటనలు ఇస్తే చట్టరీత్యా, కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు హెచ్చరించారు. కలెక్టర్ గారి ఆదేశానుసారం పి.సి అండ్ పి. ఎన్. డి.టి యాక్టును సంబంధిత ఆస్పత్రులు పటిష్టంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరిగా జిల్లా అప్రప్రియేట్ అథారి టీలో నమోదై చట్టంలోని సూచనలను ఖచ్చితముగా పాటించాల న్నారు. లేనియెడల నిర్వాహకులకు 50 వేల రూపాయలు నుండి లక్ష రూపా యల వరకు జరిమానా తో పాటు మూడు నుంచి ఐదు సంవత్సరముల జైలు శిక్ష ఉంటుందని డి.ఎం. అండ్ హెచ్. ఓ డాక్టర్ కే. నాగరాజు తెలియజేశారు.

పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలో పండించే పసుపుకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవా రం ఒంటిమిట్ట డిప్యూటీ తాసిల్దార్ అంజనా గౌరీకి ఆయన వినతి పత్రం అందించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రైతులుఒక ఎకరా పసుపు పంట సాగు చేయడానికి అరు గాలం శ్రమించి 50 వేల రూపాయలు వరకు ఖర్చు చేస్తున్నార న్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరి ఆంధ్ర ప్రదేశ్ లోపసుపు12 వేల రూపా యలు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించుకుం టే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

5వ తరగతి దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర -మైలవరం : మండల కేంద్రములో వున్నా గురుకుల బాలికల పాఠశాలలో 5 వ తరగతి మరియు 8 వ తరగతి విద్యార్థినిలకు ప్రవేశాలకు సంబంధించిన పరీక్షకు ఈ నెల 31వ తేదీ లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసు కోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట సావిత్రి సోమవారం సాయం త్రం విలేఖరులకు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 5వ తరగతి లో 80 సీట్లు మరియు 8 వ తరగతి లో మిగిలిన సిట్లు ఉన్నా యని పేర్కొన్నారు. కావున అర్హులైన విద్యార్థులు ఏపీఆర్ యస్.ఏపీ సి యస్ యస్. ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని ప్రవేశ పరీక్ష కు సిద్దపడాలని అన్నారు.